




## బాధితులకు అండగా జిల్లా పోలీసు వ్యవస్థ

- జిల్లా పోలీసు కార్యాలయంలో 28 ఫిర్యాదుల స్వీకరణ
- తక్షణమే స్పందించి పరిష్కా రానికి ఆదేశాలు
- సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే
- అసాంఘిక కార్యకలాపాలపై సమాచారాన్ని 8712659 973 వాట్సప్ ద్వారా తెలియ జేయాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

08

## సింగరేణిలో 2025 26 వార్షిక బొగ్గు

# ఉత్పత్తి లక్ష్యం నెరవేరేనా..?

- లక్ష్యానికి 19 శాతం లోటు
- మార్చి నెలే కీలకం
- అండర్‌గ్రౌండ్ గనుల్లో తీవ్ర తగ్గుదల
- పెద్ద ఏరియాలపై పెరిగిన భారం







# రంగుల కేళి..



రంగుల పండగ రానే వచ్చింది. శిశిరను సాగనంపుతూ వసంతానికి ఆహ్వానించే సందర్భంలో వచ్చే హోలీ వేడుకకు సమయమైంది. ప్రకృతితో అనుబంధం పెనవేసుకున్న రంగుల కేళి హోలీ అడుకోవడానికి చిన్నా.. పెద్దా తేడా లేకుండా సిద్దమయ్యారు. నూతన నవధాన్యాలతో తయారు చేసిన వంటకాలను మత, మతారాలకు అలంకరిస్తారు. ఊరి పొలిమేర వరకు వాయిద్యాల మధ్య ఊరేగిస్తూ తీసుకెళ్తారు. సంస్కృతి సంప్రదాయ బద్దంగా భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి దహనం చేస్తారు...



# పరీక్షల భయాన్ని వీడి.. లక్ష్యాల వైపు సాగాలి

**-రెబ్బెనబల్లి ప్రభుత్వ పాఠశాలలో మోటివేషనల్ సెషన్**

**-విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన ప్రముఖ ట్రైనర్ బద్రి గోపి కృష్ణ**



**దండేపల్లి, మార్చి 2 (ప్రజాజ్యోతి):** మండలంలోని రెబ్బెనబల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల కోసం "ఫ్రమ్ ఫియర్ టు ఫ్యూచర్" పేరుతో ప్రేరణాత్మక, కెరీర్ మార్గదర్శక కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. విజన్ ఐ ఈద్యూ సీఈఓ, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బద్రి గోపి కృష్ణ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని వదిలి, ఒత్తిడిని ఎలా జయించాలో వివరించారు. కథలు, ఆటలు,ప్రయోగిక చిట్కాల ద్వారా ఆత్మవిశ్వాసాన్ని ఎలా పెంచుకోవాలో అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఎస్‌సీ పరీక్షలకు సిద్ధమయ్యే విధానం, కెరీర్ ప్లానింగ్‌పై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధమని ఆయన పేర్కొన్నారు. ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంత్రి రాజు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసమే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ఇది వారికి ఎంతో స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం రూపాచారి, విజన్ ఐ ఈద్యూ టీమ్ మెంబర్ ముత్తే రమేష్, ఉపాధ్యాయులు, 98 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# గల్ఫ్ ప్రాంతంలో ఉన్న తెలుగువారు అప్రమత్తంగా ఉండాలి



**జన్నారం,మార్చ్ 2(ప్రజాజ్యోతి) :** గల్ఫ్ ప్రాంతంలో చేపడుతున్న దుశ్చర్యల వల్ల తలెత్తే ఏ సమస్యల కైన కార్మికులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాలని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య, యూ ఎ ఈ, దుబాయ్ శాఖ అధ్యక్షులు ఎరుకల రాజు గౌడ్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్ఫ్ దేశాల పరిధిలో ఇరాన్ చర్యల కారణంగా ప్రాంతీయ స్థిరత్వం దెబ్బతినేలా ఉందని, దీని ప్రభావం స్థానిక ప్రజల పైన ఇక్కడ నివసిస్తున్న భారతీయులకు అదే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఎటువంటి అనుకోని సంఘటనలు , సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనకు ఇది కావాల్సిన అవసరం లేదని ప్రభుత్వం మీకు అన్నివిధాలుగా అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. అత్యంత సహాయం కోసం ప్రభుత్వం ఏర్పాటు టోల్ ఫ్రీ నెంబర్ 800463342,+971543090571 ను సంప్రదించి తమకు ఎదురవుతున్న సమస్యలను తెలుపవచ్చు అని పేర్కొన్నారు. తమ ప్రాణాలకు ఆస్తులకు ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని వారు తెలియజేశారు. ఈ పరిస్థితిని ఆసరా చేసుకుని కొందరు కేటుగాళ్లు, హ్యాకర్లు ప్రజలను మోసం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు.

# స్నేహితుల ఆర్థిక సహాయం

**బోథ్, మార్చ్ 2 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలం లోని ధన్నూర్ బి గ్రామానికి చెందిన ఈదుల్లా పూలజీ అనే యువకుడు కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నాడు. దీంతో విషయం తెలుసుకున్న ఆయన మిత్రులు పులాజి కుటుంబ పరిస్థితిని చూసి చలించిన 2008-09 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన దన్నూరు కుచలాపూర్ గ్రామాల స్నేహితులు అందరు కలిసి 22000 రూపాయలు సహాయం అందజేశారు. తమ మిత్రుని ఆరోగ్యం కుదుటపడాలని కోరుకున్నారు.





# సంకల్ప ఇంగ్లీష్ మీడియం లో ఘనంగా ముందస్తు హోలీ

**ఖానాపూర్ మార్చి 2( ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని సంకల్ప ఇంగ్లీష్ మీడియం కిడ్స్ స్కూల్లో సోమవారం ఘనంగా ముందస్తు హోలీ పండుగను చిన్నారులు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ చిన్నారుచేతులతో ముఖాలకు పూసుకొని కేరింతలు ఆటపాటలతో ఆనందంగా గడిపారు పాఠశాల కార్యక్రమంలో కరస్పాండెంట్ కల్వకుంట్ల వినయ్ కుమార్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు



# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**-ప్యాడ్లు, పెన్నులు అందజేసిన లయన్స్ క్లబ్ చైర్మన్ మల్లికార్జున్**

**-టాపర్లకు నగదు బహుమతి ప్రకటన**

**దండేపల్లి, మార్చి 2 (ప్రజాజ్యోతి):** మండలంలోని వెల్గనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ జిల్లా చైర్ పర్సన్ మాదంశెట్టి మల్లికార్జున్ సోమవారం పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు అవసరమైన రైటింగ్ ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచేందుకు, మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి వ్యక్తిగతంగా నగదు పారితోషికం అందజేస్తానని ఈ సందర్భంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి రాజన్న, ఉపాధ్యాయ బృందంవిద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ వేడుకలు

**దండేపల్లి, మార్చి 2(ప్రజాజ్యోతి):** ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా దండేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ సమతుల్యతలో వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు. ఎ. నరేష్ ఎఫ్ఎస్ఓ, ముత్యంపేట, టి. కృష్ణ ఎఫ్ బిఓ, దండేపల్లి,ఎన్. రవికిరణ్ ఎఫ్ బిఓ, తనిమడుగు,జి. నాగరాజు చారి (ఎఫ్ బిఓ, చింతపల్లి)ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లాలో బాలికలకు హెచ్పీవీ వ్యాక్సినేషన్ ప్రణాళికలు సిద్ధం



**మంచిర్యాల, 2,మార్చి ( ప్రజా జ్యోతి ):** గర్భాశయ క్యాన్సర్‌ను పూర్తిగా నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుము బిగించింది. ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అవగాహన కార్యక్రమాల కోసం పోస్టర్లు, ఫ్లెక్సీలను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) చంద్రయ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లా డుతూ, మంచిర్యాల జిల్లాలో 14 సంవత్సరాలు నిండిన 15 సంవత్సరాలలోపు ఉన్న సుమారు 8వేల 184 మంది బాలికలకు హెచ్పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ వ్యాక్సిన్ ఒక్క డోసుగా ఎడమ చేతికి ఇస్తామని, వ్యాక్సిన్ ఇచ్చిన తర్వాత గుర్తింపుకోసం చూపుడు వేలికి ఇంకు పెట్టి, వివరాలను యూవిన్ పోర్టల్‌లో నమోదు చేస్తామని, ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం మూడు నెలల పాటు కొనసాగుతుందని, అనంతరం జాతీయ టీకాల కార్యక్రమంలో కలుపుతామని తెలిపారు. పాఠశాలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం (పేరెంట్స్ టీచర్ మీటింగ్) నిర్వహించిన తరువాత, తల్లిదండ్రులకు వ్యాక్సిన్ ఉపయోగాలపై పూర్తి అవగాహన కల్పించి బాలికలకు టీకా వేస్తామని, వ్యాక్సిన్ వేయించుకునే బాలికలు తప్పనిసరిగా టిఫిన్ లేదా భోజనం చేసి రావాలని, ఖాళీ కడుపుతో టీకా వేసుకోరాదని సూచించారు. టీకా వేసుకున్న అనంతరం అరగంట పాటు వ్యాక్సిన్ కేంద్రంలోనే ఉండాలని తెలిపారు. ఈ వ్యాక్సినేషన్ పూర్తిగా స్వచ్ఛందమని, ఎవరినీ బలవంతం చేయబోమని, తల్లిదండ్రుల సమ్మతితోనే బాలికలకు టీకా వేస్తామని స్పష్టం చేశారు. అనారోగ్యంతో ఉన్నవారు, అలర్జీలు ఉన్న బాలికలకు వ్యాక్సిన్ వేయబోమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మాతా, శిశు సంరక్షణ కేంద్రాలు, పిపి యూనిట్లు, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు (చెన్నూరు, బెల్లంపల్లి, లక్షెట్టిపేట) మరియు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, వైద్యాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లాలోని అన్ని జిల్లా అధికారులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తూ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఇంటర్ విద్యాశాఖ, డీఆర్‌డీఏ సమన్వయంతో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు హెచ్పీవీ వ్యాక్సిన్ వేయించడం ద్వారా గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చని, అందరూ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఏ. ప్రసాద్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డీపీఓ ప్రశాంతి, సిహెచ్‌ఓలు లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, పద్మ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా మాస్ మీడియా విభాగం ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేసి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

**మంచిర్యాల, 2 మార్చి (ప్రజా జ్యోతి):** ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేసి మంచిర్యాల జిల్లా అభివృద్ధికి ప్రతి ఉద్యోగి తమవంతు తోడ్పాటు అందించాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) పి. చంద్రయ్య ఐఏఎస్ కోరారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో, సోమవారం మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) పి. చంద్రయ్య ఐఏఎస్ గారిని, అలాగే అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పదవీ బాధ్యతలు చేపట్టిన గూడూరి శ్రీనివాసరావు గార్లను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పి. చంద్రయ్య ఐఏఎస్ గారు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఐఏఎస్ ఆధ్వర్యంలో ఉద్యోగులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు.దఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) గూడూరి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా అభివృద్ధికి ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని కోరారు. అనంతరం టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు, అదనపు కలెక్టర్లతో ఉద్యోగుల సమస్యలపై చర్చించి, జిల్లా అభివృద్ధికి టీఎన్జీవో ఉద్యోగుల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, తిరుపతి, కేజియా రాణి, నరేందర్, అంజయ్య, శ్రీదర్ రాజు, శివ ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభు, పద్మలత, సురేందర్, రవి కిరణ్, రోశయ్య, కార్తీక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, లక్షెట్టిపేట యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్, చెన్నూరు యూనిట్ అధ్యక్షులు అభిషేక్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్ కుమార్, పద్మజ, ప్రణవానంద్, సరిత, వెంకటస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# సీనియర్ సిటిజన్ కార్డుల మంజూరు నిలిపివేత



**మంచిర్యాల, మార్చి 2 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలో వయోవృద్ధులకు సంబంధించి జారీ చేస్తున్న సీనియర్ సిటిజన్ కార్డుల మంజూరును తాత్కాలికంగా నిలిపివేసినట్లు జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ సిటిజన్ కార్డులకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా అధ్యయనం చేసిన అనంతరం తదుపరి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సీనియర్ సిటిజన్ కార్డుల జారీపై సమీక్ష చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం అర్హతలను పరిశీలించిన అనంతరమే కార్డుల మంజూరు చేపడతామని స్పష్టం చేశారు. అలాగే, గతంలో జారీ చేసిన సీనియర్ సిటిజన్ కార్డుల వివరాలను కూడా సమీక్షించనున్నట్లు, అర్హత ప్రమాణాలు పాటించని పక్షంలో కార్డులను రద్దు చేసే అవకాశం ఉందని వెల్లడించారు.

# ఎస్బీఐ లైఫ్ అత్యుత్తమ సేవల అవార్డు నార్ల వెంకటేష్‌కు

**మంచిర్యాల, 2,మార్చి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాలలోని ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను నార్ల వెంకటేష్‌కు ఘన సన్మానం లభించింది. నిజామాబాద్ లోని సుగుణ గార్డెన్స్ లో నిర్వహించిన హానర్ కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ యాజమాన్యం తరపున ఆర్.ఎం. వంశీ శ్రీధర్ రెడ్డి, డి.ఆర్.ఎం. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నార్ల వెంకటేష్ అవార్డును స్వీకరించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎస్బీఐ లైఫ్ సంస్థతో అడ్వైజర్‌గా పనిచేస్తూ, ప్రజలకు నాణ్యమైన పాలసీలను అందిస్తూ నిరంతరం సేవలు అందించినందుకు గాను ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నార్ల వెంకటేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ప్రోత్సహించిన ఎస్బీఐ లైఫ్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత మెరుగైన పనితీరుతో సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ యాదగిరి రెడ్డి, యూనిట్ మేనేజర్ డి. సుధాకర్, కుమార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలకు మానసిక ఆరోగ్యం అత్యంత అవసరం

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య



మంచిర్యాల, 2,మార్చి (ప్రజా జ్యోతి): పిల్లలకు మానసిక ఆరోగ్యం అత్యంత అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. జిల్లాలోని నస్పూర్‌లో ఉన్న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనితతో పాటు వైద్య శాఖ అధికారులతో కలిసి మానసిక ఆరోగ్య అవగాహనకు సంబంధించిన గోడప్రతులను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల్లో సానుకూల మానసిక పరివర్తన కలగజేయాలని, పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. అలాగే పౌష్టికాహారం, సులభంగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకునే అలవాటు పిల్లల్లో పెంపొందించాలని తెలిపారు. మానసిక ఆరోగ్యానికి సంబంధించిన సందేహాలు లేదా సమస్యలు ఉన్నవారు 14416 నంబర్‌కు సంప్రదిస్తే, ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా ఆరోగ్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. మానసిక ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులు, పరీక్షల భయంతో బాధపడుతున్న వారు టెలిమేడ్ మానస్ కార్యక్రమం ద్వారా ఉచిత కౌన్సిలింగ్ సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలలో పరీక్షలు జరుగుతున్న కేంద్రాల్లో ఆర్‌బీఎస్‌కే బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు భయపడకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. ఏ. ప్రసాద్, డిపిఓ ప్రశాంతి, సిహెచ్‌ఓలు లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, సంపత్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్‌తో పాటు జిల్లాలోని ఆర్‌బీఎస్‌కే వైద్యులు పాల్గొన్నారు.

# జన్నారం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



నూతన అధ్యక్షుడు గాజుల లింగన్న గౌడ్



కోశాధికారి శీల చంద్రశేఖర్



ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్

జన్నారం,మార్చ్ 2(ప్రజాజ్యోతి) మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయం లో సోమవారం ప్రెస్ క్లబ్ సభ్యుల సమక్షంలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జన్నారం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడి గా చిలువేరు నర్సయ్య, అధ్యక్షుడిగా గాజుల లింగన్న గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జాడి వెంకట్,ఉపాధ్యక్షులుగా ఎంబడి మల్లేశ్, సతీష్ గౌడ్, మేడ మురళీధర్, కోశాధికారిగా శీల చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శులుగా నిమిషకవి రాజేందర్, కొండపల్లి ప్రశాంత్, మధుర సతీష్, ముఖ్య సలహాదారులుగా పూదరి సత్యనారాయణ, మందపల్లి కాంతయ్య, కందుల రమేష్, గడ్డం భానుకిరణ్, ప్రచార కార్యదర్శిగా గోనె సత్యం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాజుల లింగన్న గౌడ్ మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని, అలాగే అందరి సభ్యుల సహకారం ఉండాలని, అందరం కలిసి ఒక కుటుంబ సభ్యులుగా కలిసి మెలిసి ఉండి క్లబ్ యొక్క గొప్పతనాన్ని, మన ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

## ఫోటో రైట్ అప్: విజేతలకు బహుమతులు అందచేస్తున్న ఎఫ్ ఆర్ వో సుష్మా రావు

జన్నారం,మార్చ్ 2,(ప్రజాజ్యోతి): జీవ వైవిధ్యం లో మానవ జీవనం కూడా ఆదవితో ముడి పడి ఉంది అని ఎఫ్ ఆర్ వో సుష్మా రావు అన్నారు.జన్నారం మండలం తపాలపూర్ గ్రామం లోని జెడ్ పి ఎచ్ ఎస్ పాఠశాలలో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవము సందర్భముగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం, అలాగే పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మానవ జీవన మనుగడకు అడవుల ప్రాధాన్యత ఎంతో కలిగి ఉందని వివరించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుంపల తిరుపతి కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే పాఠశాలకు మొదటి సారి విచ్చేసిన ఎఫ్ ఆర్ వో సుష్మా రావు ను ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ వో నదీమ, శంకర్, ఉపాధ్యాయ బృందం, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మందమర్రిలో ఘనంగా డి. శ్రీపాదరావు జయంతి.

మందమర్రి, మార్చి 02 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాజీ స్పీకర్ డి. శ్రీపాదరావు జయంతిని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్. రాధాకృష్ణ, ఏరియా జనరల్ మేనేజర్, యూనియన్ నాయకులు, సిబ్బంది కలిసి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన ప్రజానాయకుడు శ్రీపాదరావు అని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా ఆయన సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రజాస్వామ్య విలువలను కాపాడారని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జి.ఎల్. ప్రసాద్, ఎస్.ఓ. టు జి.ఎం, దాగం మల్లేష్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ, అశోక్, డీజీఎం (పర్సనల్), రవి, సీ.ఎం.ఓ.ఏ.ఐ జాయింట్ సెక్రటరీ, సత్యనారాయణ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, రమణ, ఏఐటీయూసీ జి.ఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

# టేకు కలప పట్టివేత.. నిందితుడు పరారీ

దండేపల్లి ,మార్చి 2(ప్రజాజ్యోతి ): అటవీ శాఖ అధికారులు అక్రమ కలప రవాణాపై ఉక్కుపాదం మోపారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఊట్ల గ్రామ పరిసరాల్లో తనిఖీలు చేపట్టిన అటవీ సిబ్బంది, అక్రమంగా తరలిస్తున్న టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ఊట్ల గ్రామం నుండి ఒక వ్యక్తి తన స్ప్లెండర్ మోటార్‌సైకిల్‌పై నాలుగు టేకు రఫ్ స్క్వేర్స్‌ను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన అటవీ శాఖ సిబ్బంది నిందితుడిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే, దూరం నుంచే అధికారులను గమనించిన నిందితుడు, కలపతో ఉన్న బైక్‌ను అక్కడే వదిలేసి అడవిలోకి పరారయ్యాడు. స్వాధీనం చేసుకున్న కలప నిందితుడు వదిలి వెళ్లిన వాహనాన్ని పరిశీలించగా, అందులో 0.180 క్యూబిక్ మీటర్ల పరిమాణం కలిగిన 4 టేకు రఫ్ స్క్వేర్స్ లభించాయి. వీటి అంచనా విలువ సుమారు రూ. 25,000/- ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈ దాడుల్లో ఎఫ్.ఎస్.ఓ, రాజేందర్, ఎఫ్.బి.ఓ మధుకర్,బేస్ క్యాంపు వాచర్ చిన్నయ్య పాల్గొన్నారు. స్వాధీనం చేసుకున్న కలపను, మోటార్‌సైకిల్‌ను తదుపరి విచారణ నిమిత్తం రేంజ్ కార్యాలయానికి తరలించారు. అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేసి, పరారైన నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



# సింగరేణిలో 2025-26 వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం నెరవేరేనా..?



**మంచిర్యాల, 2,మార్చి (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా అత్యుత్తమ ప్రభుత్వ రంగ సంస్థగా గుర్తింపు పొందిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఈ ఆర్థిక సంవత్సరం (202526) కు 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. అయితే ఆర్థిక సంవత్సరం ముగింపుకు చేరువవుతున్నప్పటికీ, ఇప్పటివరకు సాధించిన ఉత్పత్తి లక్ష్యానికి గణనీయంగా తక్కువగానే ఉండటంతో వార్షిక లక్ష్యం నెరవేరుతుందా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఫిబ్రవరి నెలాఖరు వరకు 11 నెలల వ్యవధిలో సింగరేణి సాధించిన మొత్తం బొగ్గు ఉత్పత్తి 5,27,04,208 టన్నులు మాత్రమే. ఇది మొత్తం లక్ష్యంలో 81 శాతం కాగా, ఇంకా 19 శాతం లోటు స్పష్టంగా కనిపిస్తోంది. వార్షికంగా 6,46,80,051 టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను ఇప్పటివరకు సుమారు 5,27,04.209 ( 81 శాతం ) మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే ఉత్పత్తి జరిగింది.

**బొగ్గు ఉత్పత్తి కి మార్చి నెలే చివరి ఆశ.........**

వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు ఇప్పుడు మిగిలినది మార్చి నెలలోని కొన్ని రోజులు మాత్రమే. తాజా లెక్కల ప్రకారం ఇప్పటివరకు సుమారు 64.68 మిలియన్ టన్నుల ఉత్పత్తి మాత్రమే నమోదైంది. ఇంకా 7.32 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉంది. మిగిలిన రోజుల్లో ఈ స్థాయి ఉత్పత్తి సాధించడం సింగరేణికి పెద్ద సవాలుగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి అధికారుల వరకు తీవ్ర ఒత్తిడి నెలకొన్నట్లు సమాచారం.

పరిపాలనా మార్పులు ప్రభావమా...?

ఈ ఆర్థిక సంవత్సరంలో ముగ్గురు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్లు మారడం కూడా క్షేత్రస్థాయిలో స్పష్టమైన మార్గదర్శకాలు, సమన్వయం కొంత మేరకు ఆలస్యమయ్యే పరిస్థితిని తీసుకొచ్చిందని పరిశీలకులు భావిస్తున్నారు. ( అదే విధంగా కార్మికుల గైర్హాజర్లు కూడా ) ఇది నేరుగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి సంబంధం లేకపోయినా, అమలు స్థాయిలో ప్రభావం చూపిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

**12 ఏరియాల్లో జరిగిన బొగ్గు ఉత్పత్తి (టన్నుల్లో) వివరాలు**

సింగరేణి వ్యాప్తంగా 12 ఏరియాల్లో అండర్‌గ్రౌండ్, ఓపెన్‌కాస్ట్ గనుల ద్వారా బొగ్గు ఉత్పత్తి కొనసాగుతోంది. ఫిబ్రవరి వరకు వచ్చిన ఏరియా వారీ గణాంకాలు ఉత్పత్తిలో తీవ్ర అసమతుల్యతను స్పష్టంగా చూపుతున్నాయి. ఏరియా వారీగా ఫిబ్రవరి వరకు ఉత్పత్తి (టన్నుల్లో) వివరాలు ఇలా ఉన్నాయి . వెనుకబాటుకు కారణాలను పరిగణ లోకి తీసుకుంటే ..ఈ గణాంకాలను పరిశీలిస్తే, ముఖ్యంగా అండర్‌గ్రౌండ్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి తీవ్రంగా తగ్గడం ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అంతేకాకుండా, కొన్ని ఏరియాల్లో వాస్తవ పరిస్థితులకు మించి లక్ష్యాలను నిర్ధారించడం, వర్షాలు, యంత్రాల మరమ్మతులు, కార్మిక సమస్యలు, నిర్వహణ లోపాలు, వంటివి కూడా ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం చూపినట్లు అధికారులు చెబుతున్నారనే కంటే భావిసున్నారని చెప్పవచ్చు .పెద్ద ఏరియాలపైనే భారం పడింది .వార్షిక లక్ష్యంలో ఏర్పడిన లోటును భర్తీ చేయాలంటే, ఎక్కువ గనులు, ఎక్కువ కార్మికులు ఉన్న శ్రీరాంపూర్, మందమర్రి, భూపాలపల్లి, రామగుండం -1,2,3 ఏరియాలు వంటి పెద్ద ఏరియాలు లక్ష్యాన్ని మించి ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉంది. అయితే ఈ ఏరియాలే ఇప్పటివరకు లక్ష్యానికి గణనీయంగా వెనుకబడి ఉండటంతో, మిగిలిన రోజుల్లో లోటు పూడ్చడం కష్టసాధ్యమేనని కార్మిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ప్రస్తుత నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పర్యవేక్షణలో అధికారులు ఎలాంటి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తారు? మార్చి నెలలో అసాధారణ స్థాయిలో ఉత్పత్తి సాధ్యమవుతుందా? లేక మరో ఏడాది సింగరేణి వార్షిక ఉత్పత్తి లక్ష్యం చేజారిపోతుందా? అన్నది వేచి చూడాల్సిందే.



# ఘనంగా బోనాలు

**బోథ్, మార్చ్ 1 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని కౌఠబి గ్రామంలోని పోచమ్మ బోనాల పండుగను రెడ్డి మహిళలు రెడ్డి సంఘం లో ఘనం గా నిర్వహించారు. భారీ సంఖ్యలో మహిళలు సంప్రదాయ బోనం నెత్తిన ఎత్తుకొని పోచమ్మ ఆలయా నికి చేరుకుని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. భక్తిశ్రద్ధలతో మహిళలు సంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలు చేశారు. పాడి పం టలు సమృద్ధిగా పండాలని, వర్షాలు సమృ ద్ధిగా కురవాలని మొక్కుకున్నారు.





# పాఠశాలల్లో ముందస్తు హోలీ సంబరాలు

**జన్నారం,మార్చ్ 2(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం లోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగానే జన్నారం మండలం కలమడుగు గ్రామం లోని వివేకానంద పాఠశాలలో హోలీ పండుగ ఎందుకు జరుపుకుంటారు అనే అంశంపై చిన్నారులతో నాటకము వేయించి కార్యక్రమం నిర్వహించారు. ఈ నాటిక చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. అలాగే హోలీ రంగులను ప్రకృతి నుంచి వచ్చే రంగులను వాడాలని, కెమికల్ రంగులను అసలు వాడకూడదని పిల్లలకు పాఠశాల కరెస్పాండెంట్ సతీష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్,ఇన్చార్జి తిరుపతి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్జునగుట్టలో గుడుంబా తయారీపై కోటపల్లి పోలీసుల దాడి

**35 లీటర్ల గుడుంబా స్వాధీనం ముగ్గురిపై కేసులు నమోదు**

**మంచిర్యాల, 2 మార్చి (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారీ, విక్రయాలను పూర్తిగా అరికట్టే దిశగా మంచిర్యాల జిల్లా కోటపల్లి పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. కోటపల్లి ఎస్సై రాజశేఖర్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం అర్జునగుట్ట గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో గుడుంబా తయారీ, నిల్వలో ఉన్న ప్రాంతాలను గుర్తించిన పోలీసులు మొత్తం 35 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 300 లీటర్ల బెల్లపు పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేయడంతో పాటు తయారీకి ఉపయోగిస్తున్న సామగ్రిని కూడా సీజ్ చేశారు. పోలీసుల దర్యాప్తులో అర్జునగుట్ట గ్రామానికి చెందిన ఆకుదారి అనిల్ (20) వద్ద నుంచి 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోగా, అతని వద్ద గుడుంబా తయారీకి ఉంచిన 300 లీటర్ల బెల్లపు పానకాన్ని ధ్వంసం చేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన అట్టేలా మల్లయ్య (62) వద్ద నుంచి 15 లీటర్ల గుడుంబా, ఆకుదారి సదువలి (40) వద్ద నుంచి 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన ముగ్గురిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు కొన సాగుతున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ, గ్రామాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా కారణంగా అనేక కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ఇలాంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ బుజ్జిబాబు, టీజీఎస్పీ కానిస్టేబుళ్ల మల్లేష్, సాయికృష్ణ, నరేష్ లు పాల్గొన్నారు



## కారుణ్య నియామకాలు పొందినవారు క్రమశిక్షణతో తమ విధులు నిర్వర్తించాలి





నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 2 ,( ప్రజాజ్యోతి ): కారుణ్య నియామకాలు పొందిన ఉద్యోగులందరూ క్రమశిక్షణతో తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కారుణ్య నియామకాలు పొందిన 18 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నియామకాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ కారణాల వల్ల గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఏ స్థాయి ఉద్యోగమైనా బాధ్యతతో, క్రమశిక్షణతో నిర్వహించి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొత్తం 18 మందిలో 13 మందికి జూనియర్ అసిస్టెంట్, 4 మందికి ఆఫీస్ సబార్డినేట్, 1 వ్యక్తికి కామాటి పోస్టులకు సంబంధించిన నియామక పత్రాలు అందజేశారు. నియామక పత్రాలు అందుకున్న వారు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, కలెక్టరేట్ ఏవో స్వాతి, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఘనంగా వేములకుర్తి లక్ష్మీ వెంకటేశ్వరుని కళ్యాణం



మార్చి 2( ప్రజా జ్యోతి ) : కలియుగ ఆరాధ్య దైవం మానవాళిలో సంకటములు (కష్టములు )బాపే వేముల కుర్తి లక్ష్మీ వెంకటేశ్వరుని కళ్యాణోత్సవం సోమవారం ఘనంగా వేద పండితులు చక్రపాణి నరసింహామూర్తి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మంత్రరాజ్యం శ్రీనివాసాచార్య తో పాటు పురోహితులు మంత్రరాజం జానకి రామకృష్ణ ఆచార్య సామోజి నవీనాచార్య తిరునగరి నందకిషోర్ ఆచార్య వేదమంత్రాలతో నిర్వహించారు కళ్యాణ కార్యక్రమంలో పెంట లక్ష్మీ లింబాద్రి గ్రామ పెద్దలు వనజ మధుసూదనరావు మాలపు రాములు దంపతుల తో పాటు పలువురు ఆలయ కమిటీకి చెందిన దంపతులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారుఆలయ కమిటీ అధ్యక్షులు కొబాజీ లక్ష్మీనరసయ్య రాధారావు రవి ఆరే లింగారెడ్డి రెడ్డి వేణి లక్ష్మీనరసయ్య సీనియర్ జర్నలిస్ట్ అంకతి భరత్ కుమార్ బ్రహ్మోత్సవాల్లో పాలుపంచుకొని స్వామి సేవకు కృతజ్ఞులు అయ్యారు ఈ సందర్భంగా వేమనకుర్తి వెంకటేశ్వరుని చరిత్రను వేద పండితులు నరసింహామూర్తి తెలుపుతూ గత శతాబ్దాల క్రితం స్వయంభుగా 12 మంది ఆల్వారాదూలతో తో పాటు జగద్గురు రామానుజ చార్యులు తో సమూహంగా లక్ష్మి వెంకటేశ్వరుడు వెలసారని అన్నారు ఈ ప్రాంత భక్తుల కష్టాలను తీర్చే స్వామిగా వెలిసిల్లారని గత శతాబ్ద క్రితం నుండి చక్రపాణి వంశీయులు స్వామివారి పురోహితులుగా మెలిగి వంశపారంపరంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాహితిగా వస్తుందని తెలిపారు ఉమ్మడి అదిలాబాద్,నిజామాబాద్ కరీంనగర్ జిల్లాలలోనే ఇలాంటి ప్రతిష్టమైన పురాతన రాతి కట్టడం ఆలయం ఎక్కడ లేదని ప్రతి ఏటా కాముడు పౌర్ణమికి మూడు రోజుల ముందు నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని మొదటి రోజు యజ్ఞ హోమాలతో పాటు రెండవ రోజు కళ్యాణం, స్వామి వారి రథోత్సవం పల్లకి సేవ జాతర కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపిశీది. వేయిలామంది భక్తులకు ఎలాంటి అటంకాలు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి స్వామివారి దర్శన భాగ్యాన్ని వరుస క్రమంలో కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో కులాల కతీతంగా గ్రామంలోని అన్ని కులాలకు చెందిన పెద్ద మనుషులు యువజన సంఘాలు వెంకటేశ్వరుని సైనికులుగా పనిచేసి ఎలాంటి ఆటంకాలు కలగకుండా విజయవంతంగా జరిగేందుకు కృషి చేశారు. బ్రహ్మోత్సవాల అనంతరం మరుసటి రోజు వేముల కుర్తిలో హోలీ జరుపుకోవడం ఆనవాయితీ

## కామ దహనంలో పాల్గొన్న కుమారి గ్రామస్తులు

నేరడిగొండ మార్చ్ 02( ప్రజాజ్యోతి ): మండలంలో గల కుమారి గ్రామం లో హోలీ పండుగను పురస్కరించుకొని కామ దహనాన్ని జరుపుకోవడం జరిగింది. ముందుగా గ్రామస్తులు అందరూ ఊరిలో గల వీధుల గుండా డప్పుల చప్పులతో తిరుగుతూ ఆవు పేడతో చేసిన పిడకలను ఊరి మధ్యలో పిడకలను పేర్చి గ్రామ పెద్దలు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు అందరూ కలిసి గ్రామానికి చెందిన పెద్దకాపు బండారి. వెంకటరమణ చే, కామ దహనాన్ని చేయించారు. అనంతరం గ్రామ పెద్దలు కామ దవనం చేయడం వల్ల ఊరికి మంచి జరగాలని గ్రామ ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు బాగా పండాలని మొక్కులు తీర్చుకుంటూ పూజలు చేశారు. అనంతరం కాముని కాల్చిన అగ్నిచే ప్రతి ఇంటిలో దీపాలను వెలిగించుకుంటారు. ఇందులో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉపసర్పంచ్ ఆడేపు రవి, వార్డు సభ్యులు, వి.సాయి కిరణ్,జాదవ్ ఆకాష్,వాటర్ ప్లాంట్ చైర్మన్ చంద్ర సోమ్రావ్, మాజీ జెడ్పిటిసి గడ్డం భీమ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మందుల రమేష్, మాజీ సర్పంచ్ వి. రాజు యాదవ్, గ్రామ పెద్దకాపు బండారి వెంకటరమణ, కమలాకర్ రెడ్డి, కుమ్మరి. నారాయణ, మరియు గ్రామస్తులు చిన్నలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హోలీ సందర్భంగా నేడు సింగరేణిలో సెలవు

మంచిర్యాల, 2, మార్చి ( ప్రజా జ్యోతి): సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో ( ఎస్ సి సి ఎల్) నేడు ( మంగళవారం) హోలీ పండుగ సందర్భంగా యాజమాన్యం సెలవును ప్రకటించింది. సింగరేణిలోని అన్ని గనులు, కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు హోలీ పండుగ సందర్భంగా వేతనంతో కూడిన సరే ఉందు ప్రకటించింది. ఈరోజున విధులు నిర్వహించే ఉద్యోగులకు అనగా అత్యవసర సిబ్బందికి సంస్థ రూల్స్ ప్రకారము అదనపు వేతనం కూడా చెల్లించబడుతుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసి ఉద్యోగులు ఈ విషయాన్ని గమనించాలని ఉత్తరువులో పేర్కొంది. కాగా నేడు చంద్రగ్రహణం సందర్భంగా హోలీ పండుగను బుధవారం రోజు జరుపుకోవాలని పండితులు సూచించారు.

## ఆధ్యాత్మికత అభివృద్ధి సమాజానికి మార్గదర్శకం

**ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్**



లోకేశ్వరం మార్చి 2 (ప్రజా జ్యోతి): సమాజంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికం పట్ల శ్రద్ధ చూపితే జీవన వికాసంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు సోమవారం రోజున మండల కేంద్రంలోని గోదావరి నది పరివాహక ప్రాంతం లో ఉన్న పురాతనమైన దేవాలయం బ్రహ్మేశ్వరాలయం ఈ ఆలయంలో గత 30 సంవత్సరాలుగా పరిసర గ్రామాల ప్రజలకు ఆధ్యాత్మికం పట్ల తన ప్రవచనాలు చేసి ప్రజలను చైతన్య పరిచి గత పది సంవత్సరాల క్రితం శివోహం అయినా మాహా రాజు గారి శత జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు రానున్న సంవత్సరంలో గోదావరి పుష్కరాలు వస్తున్న నేపథ్యంలో తన వంతు అభివృద్ధి చేస్తానని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు ఏర్పాటు చేసే విధంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు సాధువులు ఆయా గ్రామాల సర్పంచులు అబ్దుల్లాపూర్ సర్పంచ్ దడిగా జయలలిత భోజన్న సిందే సునీల్ జోహార్ పూర్ సర్పంచ్ దయానంద్ బిజెపి మండల అధ్యక్షుడు సాయన్న లోకేశ్వర్ మాజీ ఎంపిటిసి సభ్యుడు జయ శేఖర్ రావు మాజీ సర్పంచ్ శ్రీధర్ నాయకులు వెంగళరావు ఆయా గ్రామాల కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు

## హోలీ పండుగ ఐక్యమత్యానికి ప్రతిరూపం

**ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్**

లోకేశ్వరం మార్చి 3( ప్రజా జ్యోతి) : సమాజంలో చెడు అభిప్రాయాన్ని దూరం చేసి ఐక్యమత్యంతో కలిసి ఉండేలా జరుపే పండుగ హోలీ పండుగని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు సోమవారం రోజున ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న ఆధ్వర్యంలో ముందస్తు హోలీ పండుగను నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ జయలలిత మాట్లాడుతూ పురాణాలలో హిరణ్య కశ్యపుడి కుమారుడైన ప్రహ్లాదుడిని చంపడానికి ప్రయత్నించిన హోలీక తానే అగ్నిలో దూకి చనిపోవడం విష్ణుమూర్తి భక్తుడైన ప్రహ్లాదుడు నీ కాపాడడం హోలికా దహనం అంటే చెడును దూరం చేసి మంచి వైపు ప్రయాణించడం అని పండుగ సంకేతం అని ఆమె పేర్కొన్నారు ఒకరినొకరు రంగులు చల్లుకోవడం వల్ల ఐక్యమత్యం ఏర్పడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయినాథ్ ఉపాధ్యాయురాలు నవత తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి అర్జీలను తక్షణం పరిష్కరించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 2, (ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజ ల నుంచి స్వీకరించే ప్రతి అర్జీ ని త్వరితగతిన పరిష్కరించా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావే శ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జి ల్లా కలెక్టర్ పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి న ప్రజల అర్జీలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణి ద్వారా వచ్చే ప్రతి దర ఖాస్తులను నిర్లక్ష్యం చేయకుం డా శాఖల వారీగా సమీక్షించి, నిర్ణీత గడువులో పరిష్కరిం చాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని స్పష్టం చేశారు. ఇం దిరమ్మ ఇళ్ల మంజూరు, సా మాజిక భద్రతా పెన్షన్లు, ఉపా ధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాల కు సంబంధించి మొత్తం 87 అర్జీలు అందినట్లు తెలిపారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, సమస్యల పరిష్కారానికి అ వ సరమైన చర్యలు చేపట్టాలని



అధికారులను ఆదేశించారు. ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, స మస్యల పరిష్కారంలో జా ప్యం జరగకుండా నిరంతర ప ర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్ర మంలో ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీ ఓ రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, ఏవో వర్ణ, వి విధ శాఖల జిల్లా అధికారు లు, సిబ్బంది, తదితరులు పా ల్గొన్నారు.

# సంఘటన్ సృజన్ అభియాన్ లో డిసిసి అధ్యక్షులకు రాహుల్ గాంధీ దిశా దశ నిర్దేశం

**ఖానాపూర్ మార్చి 2 (ప్రజా జ్యోతి ) :** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధిష్ఠానం 10 రోజులపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల 50 మంది డిసిసి అధ్యక్షులకు శిక్షణ తరగతులు నిర్వహించింది సోమవారం చివరి రోజు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పాల్గొని పార్టీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని దిశ దశను నిర్దేశించారు గత పది రోజులుగా వికారాబాద్ అనంతగిరి హిల్స్ లో నిర్వహిస్తున్న సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమానికి ఆయన చివరి రోజు సోమవారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతుల్లో రెండు రాష్ట్రాల డిసిసి అధ్యక్షుల కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగారు. వారిని ఆప్యాయంగా పలకరించి కుటుంబ మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేశ రాజకీయాలపై రెండు గంటల పాటు ప్రత్యేకంగా ప్రసంగించిన రాహుల్ గాంధీ పలు అంశాలపై లోతైన విశ్లేషణ చేస్తూ పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. గత పది రోజులుగా కొనసాగిన రెండు రాష్ట్రాల డిసిసి అధ్యక్షుల శిక్షణ తరగతులు సోమవారం ముగిసాయి. ఈ శిక్షణ తరగతుల్లో జాతీయ నాయకులతో కలయిక, క్షేత్రస్థాయి పర్యటనలు, అగ్రశ్రేణి నాయకత్వం సూచనలు తనకు మరువలేని అనుభూతినిచ్చాయని బొజ్జు పటేల్ తెలిపారు. గత పది రోజులుగా ఈ శిక్షణ తరగతుల్లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం, చరిత్ర, తెలంగాణ చరిత్ర, కులం సామాజిక న్యాయం, కుల రాజకీయాలు, తెలంగాణ రాష్ట్ర సమస్యలు



ప్రభుత్వ పథకాల అమలు, స్త్రీ, పురుష లింగ వ్యత్యాసం మహిళా సాధికారత, సెక్యులరిజం రాజకీయాలు కార్మికుల సంక్షేమం, చట్టాలు, హక్కులు వాటి అమలు సాధికారత, భూమి హక్కులపై అవగాహన, ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థ పై అవగాహన లాంటి ఎన్నో అంశాలపై ఈ శిక్షణ తరగతుల్లో పార్టీ అగ్రశ్రేణి నాయకులు డిసిసి అధ్యక్షులకు విశ్లేషణాత్మక అవగాహనను కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. శిక్షణ తరగతుల నిర్వాహకులు సచిన్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు షర్మిల, ఇన్చార్జీలు మీనాక్షి నటరాజన్, మాణిక్యం ఠాకూర్, వక్తలు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి సీతక్క కోదండరాం కంచె ఐలయ్య బంగ్యా భూక్యా కొప్పుల రాజు ప్రవీణ్ చక్రవర్తి ఎంపీ సెంథల్ తదితరులు పలు అంశాలపై ఈ శిక్షణా తరగతుల్లో బోధించినట్లు బొజ్జు పటేల్ తెలిపారు.

# వ్యక్తిత్వ వికాస కార్యక్రమం

**బోథ్, మార్చ్ 2 (ప్రజా జ్యోతి):** సోనాల మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మోటివేషనల్ స్పీకర్స్ బద్దం పురుషోత్తం రెడ్డి,గొడిసెల రమణ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి,చేతివ్రాత మెరుగుపరచుకోవడం,అభ్యసన వాయిదా వేయకుండా ఉండడం, మూర్తిమత్వం,విద్యార్థుల క్రమశిక్షణ,బాల్యం నుండి లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే తప్పనిసరిగా అది విద్యార్థులను లక్ష సాధన దిశగా ముందుకు తీసుకెల్తుంది.మరియు నవోదయ, గురుకుల, సైనిక పాఠశాల ప్రవేశ పరీక్షల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్స్ బద్దం పురుషోత్తం రెడ్డి, గొడిసెల రమణా గౌడ్, డైరెక్టర్స్ కొస్మెట్ శుద్ధోధన్,మునిగెల శ్రీధర్, ఉపాధ్యాయ బృందము,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# బ్యాంకు కొలువులను సాధించిన శ్రీజా రెడ్డి

**లక్షణ చాంద, మార్చి 2 (ప్రజా జ్యోతి) :** మండలంలోని మునిపెల్లి గ్రామానికి చెందిన షేరు రాజారెడ్డి కుమార్తె శ్రీజా రెడ్డి ఇటీవల రెండు కొలువులకు ఎంపికైంది. ఐబిపిఎస్ ఇండియన్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ లో క్లర్క్ ఎగ్జామ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు లైనటువంటి డిసిసిబి డిస్ట్రిక్ట్ కో



అపరేటివ్ సెంట్రల్ బ్యాంకులోను,మరియు యుబిఐ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోను కొలువులను సాధించింది. బ్యాంకింగ్ కొలువులను సాధించిన శ్రీజారెడ్డిని గ్రామస్తులతో పాటు పలువురు అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వర గా పరిష్కరించాలి

**ఐటీడీఏ ఏవో దామోదర స్వామి**



**ఉట్నూర్, మార్చి 2,( ప్రజా జ్యోతి):** ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖా స్తులపై క్షేత్రస్థాయి లో పరిశీ లించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వ యంతో చర్యలు తీసుకోవాల ని ఉట్నూర్ ఐటీడీఏ ఏవో దా మోదర స్వామి అన్నారు. సో మవారం కార్యాలయంలో ని ర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో వివిధ సమస్యలపై ప్ర జల నుంచి అర్జీలు స్వీకరించా రు. జైనూర్ మండలం అద్దె సారా గ్రామానికి చెందిన పం ద్రం పండు తనకి ఆసరా పిం ఛన్ మంజూరు కల్పించాల ని, గాదిగూడ మండలం లోకా రి కె గ్రామానికి చెందిన ఆత్రం మహేష్ తనకి అంబులెన్స్ నందు డ్రైవర్ గా నియ మిం చాలని కోరారు. తలమడుగు మండలం ఉమ్రి టి గ్రామానికి చెందిన చిక్రం సులోచన తనకి ఏ ఆన్ ఏం ఉద్యోగం కొరకు అర్జీ కోరారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛ న్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భ రోసా, స్వయం ఉపాధి పథకా ల మంజూరు, వ్యవసాయ, రె వెన్యూ శాఖలకు సంబంధిం చిన సమస్యలు పరిష్కరించా లని దరఖాస్తులు అందజేశా రు. ఈ కార్యక్రమంలో సంబం ధిత అధికారులు పాల్గొన్నా రు.



# డివిజన్ లో పలు సొసైటీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన రా ష్ట్ర జీసీసీ చైర్మన్

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 2, (ప్రజా జ్యోతి):** గిరిజన సహకార సంస్థ (జిసి సి) ఉట్నూరు డివిజన్ పరిధి లో మౌలిక వసతులను మెరు గుపరచడానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని డిసిసి డివిజనల్ మేనేజర్ గు డిమల్ల సందీప్ కుమార్ గిరిజ న సహకార సంస్థ రాష్ట్ర చైర్మ న్ శ్రీ కోట్నాక్ తిరుపతిని కోరా రు.సోమవారం నాడు డివిజ న్ పరిధిలోని పలు జిసిసి సొ సై టీలను గోడౌన్లను, డివిజన ల్ ఆఫీసులను, ఆకస్మికంగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ జిసిసి చైర్మన్ శ్రీ కొట్నాక్ తిరు పతి తనిఖీ చేశారు. డివిజన ల్ ఆఫీస్ కార్యాలయ భవనా న్ని సైతం పరిశీలించి మరమ్మ త్తులకోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.41 కొత్త డీ ఆర్ డిపోల నిర్మాణా నికి రూ.8.20 కోట్లు, 21 డిఆ ర్ డిపోల మరమ్మతులకు కో టి రూపాయలు, డివిజనల్ ఆఫీస్ మరమ్మత్తులకు 10 లక్షలు, కాగజ్ నగర్, జన్నా రం, ఆసిఫాబాద్ కార్యాలయా ల నిర్మాణానికి రూ. 1.50 కో ట్లు, అటవీ ఉత్పత్తుల సేకర ణకు రూ. 2.10కోట్ల రూపా యలు నిధులు మంజూరు చేయాలని డివిజనల్ మేనేజ ర్ సందీప్ కుమార్ జిసిసి చైర్మ న్ ని కోరుతూ నివేదిక అందిం చారు. తదుపరి గోడౌన్లలో స రుకుల నాణ్యతను పరిశీలిం చి బిల్లులన్నీ ఆన్లైన్లో నమోదు చేయాలని, నాణ్యత విష యంలో ఎలాంటి రాజీ పడొద్దు అని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్, సీనియర్ మే నేజర్ సంతోష్ కుమార్, మేనే జర్లు రమేష్, గులాబ్ సింగ్, డి విజన్ ఆఫీస్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# పార్టీ నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 2, (ప్రజా జ్యోతి):** పార్టీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ అ గ్రనేత రాహుల్ గాంధీ అన్నా రు. గత పది రోజులుగా వికా రాబాద్ అనంతగిరి హిల్స్ లో నిర్వహిస్తున్న సంఘటన సృ జన్ అభియాన్ కార్యక్రమానికి ఆయన చివరి రోజు సోమవా రం ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా శిక్ష ణ తరగతుల్లో రెండు రాష్ట్రా ల డిసిసి అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. డిసిసి అధ్యక్షు ల కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగారు. వారిని ఆ ప్యాయంగా పలకరించి కు టుంబ మంచి చెడులను అడి గి తెలుసుకున్నారు. అనంత రం దేశ రాజకీయాలపై రెండు గంటల పాటు ప్రత్యేకంగా ప్ర సంగించిన రాహుల్ గాంధీ ప లు అంశాలపై లోతైన విశ్లేషణ చేస్తూ పార్టీ శ్రేణులకు అవగా హన కల్పించారు. గత పది రో జులుగా కొనసాగిన రెండు రా ష్ట్రాల డిసిసి అధ్యక్షుల శిక్షణ తరగతులు సోమవారం ముగి సాయి. ఈ సందర్భంగా ఆది లాబాద్ డిసిసి అధ్యక్షులు నరే ష్ జాదవ్ సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమం పై మీ డియాతో తన అనుభవాన్ని పంచుకున్నారు. ఈ శిక్షణ తర గతుల్లో జాతీయ నాయకుల తో కలయిక, క్షేత్రస్థాయి పర్య టనలు, అగ్రశ్రేణి నాయకత్వం సూచనలు తనకు మరువలేని అనుభూతినిచ్చాయని బొజ్జు పటేల్ తెలిపారు. గత పది రో జులుగా ఈ శిక్షణ తరగతుల్లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మా ణం, చరిత్ర, తెలంగాణ చరి త్ర, కులం సామాజికన్యాయం, కుల రాజకీయాలు, తెలంగా ణ రాష్ట్ర సమస్యలు ప్రభుత్వ పథకాల అమలు, స్త్రీ, పురు ష లింగ వ్యత్యాసం మహిళా సాధికారత, సెక్యులరిజం రా జ కీయాలు, కార్మికుల సంక్షే మం, చట్టాలు, హక్కులు వా టి అమలు సాధికారత, భూ మి హక్కులపై అవగాహన, ప్ర భుత్వం ఆర్థిక వ్యవస్థ పై అవ గాహన లాంటి ఎన్నో అంశా ల పై ఈ శిక్షణ తరగతుల్లో పార్టీ అగ్రశ్రేణి నాయకులు డిసిసి అ ధ్యక్షులకు విశ్లేషణాత్మక అవ గాహనను కల్పించినట్లు ఆ యన పేర్కొన్నారు. ఈ పది రో జుల కార్యక్రమంలో శిక్షణ తర గతుల నిర్వాహకులు సచిన్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహే ష్ కుమార్ గౌడ్ ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు షర్మిల, ఇ న్చార్జీలు మీనాక్షి నటరాజన్, మాణిక్యం ఠాకూర్, వక్తలు ఉ పముఖ్యమంత్రి బట్టి విక్రమా ర్క, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోదండరాం, కంచె ఐలయ్య, బంగ్యా భూ క్యా, కొప్పుల రాజు, ప్రవీణ్, చక్రవర్తి, ఎంపీ సెంథల్, తది తరులు పలు అంశాలపై ఈ శిక్షణా తరగతుల్లో బోధించిన ట్లు నరేష్ జాదవ్ తెలిపారు. రాహుల్ గాంధీతో బొజ్జు పటే ల్ కుటుంబ సభ్యుల భేటి కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహు ల్ గాంధీని శిక్షణ తరగతుల చివరి రోజు డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ కుటుంబ స భ్యులు కలిశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే తల్లి దండ్రు లు గిరిజ బాయ్ భీమ్ రావు, సతీమణి ద్రుపద, కుమారులు తనీష్ పటేల్, నితీష్ పటేల్, సోదరులు రోషన్, నందు లు రాహుల్ గాంధీని కలిశారు.

# గల్ఫ్ దేశాల్లో తెలంగాణ ప్రజలు సురక్షితంగా ఉండాలి

**ఖానాపూర్ టిఆర్ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ బుక్యా జాన్సన్ నాయక్**

**ఖానాపూర్ మార్చి 2( ప్రజా జ్యోతి )** ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గల్ఫ్ దేశాలలో ఉన్న తెలంగాణ బిడ్డలు, ముఖ్యంగానిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన వాళ్లు అప్రమత్తంగా ఉండాలని బి ఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్ కోరారు అక్కడ నివసిస్తున్న తెలుగు వాళ్ళు అనవసర ప్రయాణాలు చేయకుండా, భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని . స్థానిక ప్రభుత్వాలు భారత రాయబారి కార్యాలయాలు జారీ చేస్తున్న సూచనలు, హెచ్చరికలను నిరంతరం గమనించి అమలు చేయలన్నారు ఏవైనా అత్యవసర పరిస్థితులుకల్గితే భయాందోళనకు గురి కాకుండా, సమీపంలోని భారత రాయబారి కార్యాలయాన్ని వెంటనే సంప్రదించా లన్నారు నియోజకవర్గ బాధ్యులుగా




తమ
వంతు సేవలందిస్తామని జాన్సన్ నాయక్అన్నారు

అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్: 800-46342 తో పాటు మా క్యాంప్ కార్యాలయం నంబర్ 9581170030 ను వినియోగించుకోవాలన్నారు తెలంగాణ బిడ్డలందరూ సురక్షితంగా, క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నానని

బి ఆర్ఎస్ ఇంచార్జ్

భూక్యా జాన్సన్ నాయక్ ప్రకటనలో కోరారు



# బాధితులకు అండగా జిల్లా పోలీసు వ్యవస్థ

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 2, (ప్రజా జ్యోతి):** బాధితులకు జిల్లా పోలీస్ యంత్రాంగం అండగా ఉంటుం దని జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ తెలిపారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం లో గ్రీవెన్స్ డే సందర్భంగా ప్ర జా ఫిర్యాదులను నేరుగా స్వీ కరించారు. జిల్లా నలుమూల ల నుండి విచ్చేసిన ఫిర్యాదు దారులు నేరుగా జిల్లా ఎస్పీకి తమ సమస్యలను విన్నవిం చుకున్నారు. వెంటనే స్పందిం చిన జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి సత్వ రమే పరిష్కరించాలని సూ చించారు. బాధితుల సమస్య ల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, త్వరిత గ తిన సిబ్బంది కేటాయించి స మస్య పరిష్కారానికి కృషి చే యాలని తెలిపారు. జిల్లా న లుమూలల నుండి దాదాపు 28 ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి తె లియజేశారు. వచ్చిన ఫిర్యా దులలో భూ సమస్యలు, కు టుంబ సమస్యలు, కేసుల పు రోగతులపై తమ సమస్యల ను జిల్లా ఎస్పీ కి నేరుగా తెలి యజేశారు. అసాంఘిక కార్య కలాపాలపై, చట్ట వ్యతిరేక కా ర్యకలాపాలపై ఎలాంటి సమా చారం ఉన్న నేరుగా జిల్లా ఎ స్పీ నిర్వహించబడుతున్న వా ట్సాప్ ద్వారా 8712659973 నెంబర్ కు సమాచారం అం దించవచ్చని తెలిపారు. సమా చారం అందించిన వారి వివ రాలు గోప్యంగా ఉంచబడతా యని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్లో కామ దహనం

**ఖానాపూర్ మార్చి 2( ప్రజా జ్యోతి ) :** హోలీ పండుగ సందర్భంగా ఒకరాత్రి ముందు జరిపే కామ దహనం లో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ లోని ఖానాపూర్ తిమ్మాపూర్ వీడిసిల ఆధ్వర్యంలో శివాజీ నగర్ శ్రీరామ్ నగర్ శాంతినగర్ విద్యానగర్ పలు ప్రాంతాల్లో శాస్త్రయుక్తంగా కామ దహనం చేశారు ఈ కార్యక్రమంలో ఆయా విడిసి పెద్దలతో పాటు కుల సంఘాలు యువజన సంఘాలు పాల్గొని పలుచోట్ల కామ దహనం చేశారు

